బాధితుడిని పరామర్శిస్తున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

బాధిత కుటుంబానికి పరామర్శ

కమాన్‌పూర్, జూన్ 10: కిష్టంపల్లెకు చెందిన కొసన అనిల్‌కు ఇటీవల చేయి విరిగి బాధపడుతుండగా జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ సోమవారం పరామర్శించారు. అనంతరం జూలపల్లి మాజీ ఉపసర్పంచ్ సాయికుమార్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ చిందం తిరుపతి, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ కొట్టె భూమయ్య, నాయకులు నీలం శ్రీనివాస్, బొల్లపల్లి శంకర్ గౌడ్, ఆకుల బాపు, రాంమ్మూర్తి, మల్లయ్య, పవన్, శ్రీను, సురేశ్, రాజ్‌కుమార్, ఈశ్వర్, రాజు, పవన్ ఉన్నారు.

కార్మికులను తప్పదోవ పట్టిస్తున్న నాయకులు

మాట్లాడుతున్న నాయకులు

పాలకుర్తి, జూన్10: కేశోరాం కాంట్రాక్టు కార్మికులను కొంతమంది ఇతర యూనియన్ నాయకులు తప్పుదోవ పట్టించి, టవర్ ఎక్కించి, వారి కుటుంబాలతో అడుకుంటున్నారని, కాంట్రాక్టు యూనియన్ అధ్యక్షుడు సూర సమ్మయ్య పేర్కొన్నారు. రాబొయే యూనియన్ ఎన్నికల్లో జిమ్మిక్కులు చేసి, గెలువాలని కుట్రపన్ని కార్మికులను టవర్ ఎక్కించారన్నారు. ఇప్పటివరకు కార్మికులను పూర్తిస్థాయిలో సీనియర్టీప్రకారం బేసిక్‌పర్మినెంటు పదొన్నతి లభించిందని, గడిచిన రెండున్నరేళ్ల కాలంలో ప్రతి పని పారదర్శకంగా పూర్తిచేసినట్లు తెలిపారు. మొదటివిడత16, రెండొవిడత 25 మంది కాంట్రాక్టు కార్మికులకు బేసిక్‌లు ఇప్పించామని, 39మంది లోడింగ్ కార్మికులకు వేజ్‌బొర్డు వేతనాలు ఇప్పించినట్లు తెలిపారు. టోడింగ్‌లో ఎక్సట్రాటన్నేజీ గతంలో 5 రూపాయలు ఉంటే, ఇప్పుడు 20 రూపాయలు పెంచి, 25 చెల్లిస్తున్నట్లు తెలిపారు. గతంలో లోడింగ్ ఒకప్లాంట్ మాత్రమే అగ్రిమెంట్ ఉండేదని, మా యూనియన్ వచ్చినాక 2 ప్లాంట్ అగ్రిమెంట్ చేయడం ద్వార అదనంగా 33 మందికి డ్యూటీలు లభిస్తున్నట్లు తెలిపారు. గడిచిన కాలంలో ఏ యూనియన్ సాదించిన డిమాండ్లు సాదించి కార్మికులకు న్యాయం చేస్తే, కొంతమంది నాయకులు పబ్బం గడుపుకోవడానికి కార్మికులను తప్పుదొవ పట్టిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో కార్మికనాయకులు తువ్వస తీస్‌యాదవ్, షేకేలాల్, నాయకులు తలారిశంకర్, బదావత్‌శంకర్, పున్నంరాజ్‌కుమార్, కస్సుకుమార్, సూరసంతోష్, శిలగానిరాజేశం తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌అండ్‌ఆర్ కాలనీ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం



రిజిస్ట్రేషన్ చేసిన పత్రాన్ని అందిస్తున్న సబ్ రిజిస్ట్రార్

మంథని, జూన్ 10: రచ్చపల్లి ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోని ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ సోమవారం మంథనిలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రారంభమైంది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవతో రచ్చపల్లి గ్రామస్తులకు సింగరేణి ఇచ్చిన ప్లాట్లను క్రయ, విక్రయాలు చేసుకునేందుకు వీలు కల్పించారు. ఇందులో భాగంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మొదటి ప్లాట్‌ను రిజిస్ట్రేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జనగామ నర్సింగరావు, ఐయిలి ప్రసాద్, నాగరాజు, మల్లేష్, కనవెన రమేశ్, పోగుల మహేందర్, కనవేన మల్లేశ్, శనిగరం తిరుపతి పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం

రామగిరి, జూన్ 10:బేగంపేటలో రజక సంఘం ఆధ్వర్యంలో సోమవారం మడలేశ్వర స్వామి సీతలాదేవి అమ్మవార్ల ఆలయ ప్రథమ వార్షికోత్సవం నిర్వహించారు. వేద పండితులు ప్రత్యేక పూజలు చేశారు.ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ రజక సంఘం, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు పెండ్యాల మహేశ్, నాయకులు గంధం రమేశ్, బొజ్జ శ్రీనివాస్, కుమార్, తీగల రాయమల్లు, శ్రీరాముల కుమార్, మల్లయ్య, మోహన్, బొంతల సదానందం, రంగం దశరథం, కందుకూరు శ్యామ్, సందెల శ్రీనివాస్, ఆరెల్లి మహేందర్, జట్టవేణ సంతోష్, నాంపల్లి కుమారస్వామి, రొడ్డ కుమార్, రామినేని రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ

కమాన్‌పూర్ : సిబ్బందికి యూనిఫాంలను అందజేస్తున్న ఎంఈవో

మంథని, జూన్ 10: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందించే యూనిఫాంలను మండల సమైఖ్య కార్యాలయంలో ఎంఈవో లక్ష్మికి సోమవారం అందజేశారు. గుంజపడుగు గ్రామానికి చెందిన వరలక్ష్మి గ్రామైక్య సంఘం ద్వారా 1319 యూనిఫాంలను కుట్టించి ఎంఈవోకు అందజేసినట్లు ఏపీఎం పద్మ తెలిపారు. దీని ద్వారా మహిళలకు ఉపాధి సైతం లభించిందన్నారు.

రామగిరి, జూన్ 10: మండలంలోని 17 పంచాయతీల పరిధిలో గల 29 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 1761 మంది విద్యార్థులకు యూనిఫాంలను సోమవారం పంపిణీ చేశారు. శ్రీరామగిరి మండల సమాఖ్య ఆధ్వర్యంలోని మహిళా సంఘాలలోని 60 మంది మహిళా సభ్యులకు యూనిఫాంలను కుట్టించామనీ, జత కుట్టినందుకు గాను రూ. 75 చొప్పున చెల్లిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం స్వరూపరాణి, సీసీలు బాపు, శంకర్, శోభారాణి ఉన్నారు.

కమాన్‌పూర్, జూన్ 10: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాల పంపిణీకి సిద్ధం చేశారు. ఈమేరకు మండలంలోని 1310 మంది విద్యార్థులకు ఆదివరాహ టైలరింగ్ సెంటర్ ద్వారా యూనిఫాం కుట్టించి సోమవారం ఎంఈఓ కార్యాలయంలో సిబ్బందికి పంపిణీ చేశారు. త్వరలోనే వీటిని విద్యార్థులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

అధికారి సన్మానం

గోదావరిఖని, జూన్ 10: సింగరేణి ఆర్జీ-1లో ఇంజినీర్ ఎస్‌వీ రామమూర్తి కార్పొరేట్ కొత్తగూడెంకు పదోన్నతి లభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం జీఎం కార్యాలయంలో జీఎం ఇన్‌చార్జి బానోత్ సైదులు, అధికారులు సన్మానించారు. విధి నిర్వహణలో ఇంజినీరింగ్ చేసిన సేవలను వారు కొనియాడారు. ఇక్కడ ఎస్ఓటూ జీఎం రామ్మోహన్‌రావు, ఏజీఎం పర్సనల్ లక్ష్మీనారాయణ, సివిల్ నాగేశ్వర్‌రావు, ఆంజనేయులు, పీఓ చంద్రశేఖర్, ఎజెంట్ చిలక శ్రీనివాస్, ఏరియా సేఫ్టీ అధికారి బైద్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యమివ్వాలి

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

- కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్
- ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ

పెద్దపల్లి, జూన్10(నమస్తే తెలంగాణ): ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యమిచ్చి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. 42 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు 12, ఇతర శాఖలకు 30 దరఖాస్తులు వచ్చాయి.

ప్రహరీ కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని జనగామ శివారు సర్వే నంబర్ 728/బీ లో 0-07 గుంటల తమ భూమిలో ఉన్న ప్రహరీ ని కూల్చిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని గోదావరిఖని పవర్ హౌస్‌కాలనీకి చెం దిన చల్లా బక్కారెడ్డి కలెక్టర్ దరఖాస్తు ఇవ్వగా, గోదావరిఖని ఏసీపీకి రెఫర్ చేశారు. విచారణ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మంథని సహకార సంఘం చైర్మన్, సీఈవో పై ఫిర్యాదు

మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్, సీఈవోపై చర్యలు తీసుకోవాలని మంథని మండలం సిరిపురం గ్రామానికి చెందిన రైతు దాసరి చంద్రమోహన్ ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న, సన్న కారు రైతులకు అందించే ప్రోత్సాహకాలను పెట్టుబడిదారులకు, రాజకీయ పలుకుబడిదారులకు రుణా లు అందించి డబ్బులు పోగేసుకుంటున్నారని వీరిపై చర్యలు తీసుకుని మామూలు రైతులకు రుణాలు అందించాలని కోరుతూ కలెక్టర్ దరఖాస్తు ఇచ్చారు. విచారణ జరిపి సంపూర్ణ నివేదిక అందజేయాలని జిల్లా సహకార అధికారిని ఆదేశించారు.

రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో మంథని క్రీడాకారుల ప్రతిభ

కరాటే పోటీల్లో మెడల్స్ సాధించిన క్రీడాకారులు

మంథని, జూన్ 10: రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో మంథని షోటోఖాన్ అకాడమీ క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ చూపారు. కరీంనగర్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో పట్టణానికి చెందిన జపాన్ కరాటే అసోసియేషన్, షోటోఖాన్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇన్‌స్ట్రక్టర్ కొండ్ర నాగరాజు ఆధ్వర్యంలో 17 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొని పతకాలు సాధించారు. అలాగే ఓవరాల్ ఛాంపిషన్ షిప్ కూడా కైవసం చేసుకున్నారు. ఆయా విభాగాల్లో బొడ్డేళ్ల ఇంద్రాణి, బేర ఆదిత్య తేజ. సిల్వర్ మెడల్, వడ్లకొండ శ్రీవిన్య పతకాలు సాధించారు. సాధించారు. ఆల్ కలర్ బెల్ట్ కటా, కుమితే విభాగంలో కుంట సాయి ప్రణవి, హాసిని, శ్రావ్య, శాంతి ప్రియాలు గోల్డ్ మెడల్స్, రాగుల సహస్ర, అన్ను, ఆరావ్, రాఘవలు సిల్వర్ మెడల్స్, ఐశ్వర్య, భావన, వేదన్స్, స్మీతిమన్, సాహితి, స్వరమై బ్రాంజ్ మెడల్స్ సాధించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను జేకే ఏ సౌత్ జోన్ ఇంఛార్జి రాపోలు సుదర్శన్, షోటోఖాన్ కరాటే రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూకల బానయ్య, సీనియర్ కరాటే మాస్టర్లు పర్శ బక్కయ్య, శంకర్‌గౌడ్‌లు ప్రత్యేకంగా అభినందించారు.

పిల్లలను సర్కారు బడిలో చేర్పించాలి

కాల్వశ్రీరాంపూర్ : విద్యార్థుల పేర్లు నమోదు చేసకుంటున్న ఉపాధ్యాయులు

మంథని: ర్యాలీ తీస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

కాల్వశ్రీరాంపూర్, జూన్10: పిల్లలను బడిలో చేర్పించాలని కోరుతూ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు సోమవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. పెగడపల్లి, కొత్తపల్లి, ఊషన్నపల్లె, ఇద్లాపూర్ లో ఉపాధ్యాయ సిబ్బంది. పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల ద్వారా అందుతున్న సౌకర్యాలను వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రయివేటుకు ధీటుగా ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన, ఉచిత పాఠ్యపుస్తకాలతో పాటు, దుస్తులు, మద్యాహ్న భోజనం అందుతుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు. ఆయా పాఠశాలల హెచ్ఎం లు, ఉపాధ్యాయ సిబ్బంది, సీఆర్పీలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ

ఎలిగేడు, జూన్ 10: మండలంలోని ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించారు. ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాల పంపిణీ, వారాంతపు పరీక్షలు నిర్వహిస్తూ ప్రతిభ కనభరిచిన వారికి ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి దేవేందర్‌రావు, ఏ వెంకటేశ్వర్లు, జి ప్రసాద్, హరి కృష్ణ, ఓం ప్రకాశ్, కే వెంకటేశ్వర్లు, జే సత్యనారాయణ, జి గంగారెడ్డి, సుమతి, శివశంకర్ ఉన్నారు.

ముత్యాలమ్మ వీధిలో..

మంథని, జూన్ 10: పట్టణంలోని 13వ వార్డు ముత్యాలమ్మ వీధిలో బడిబాట నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్ స్వప్న, అంగన్‌వాడీ టీచర్ కనకలక్ష్మిల ఆధ్వర్యంలో 3-5 సంవత్సరాల పిల్లల్ని అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని కోరుతూ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శ్వేత, ఆశా వర్కర్ రాధా,మల్లీశ్వరీలు పాల్గొన్నారు.

టౌన్‌షిప్ అంగన్‌వాడీ కేంద్రంలో బడిబాట

జ్యోతినగర్, జూన్ 10: రామగుండం అర్బన్ అధికారుల ఆదేశాల మేరకు ఎన్టీపీసీ పర్మినెంట్ టౌన్‌షిప్ లోని డీ టైప్ క్వార్టర్ అంగన్‌వాడీ కేంద్రంలో బడిబాట నిర్వహించారు. అంగన్‌వాడీలో చిన్నారుల అంగన్‌వాడీ టీచర్ కే సుజాత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సెంటర్‌లో పిల్లలను చేర్పించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జనగామ తిరుపతి అంగన్‌వాడీ సెంటర్‌కు రైస్ కుక్కర్‌ను బహూకరించారు. ఇక్కడ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పుష్ప లత, మర్రి ప్రకాశ్‌రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, అంగన్‌వాడీ పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. విలేజ్ రామగుండంలో హెచ్ఎం రాంపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బడిబాట ర్యాలీ జరిగింది. ఇక్కడ ఉపాధ్యాయులు శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ భక్తి లక్ష్మీ, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉన్నారు.

కల్వచర్లలో బడిబాట

రామగిరి, జూన్ 10: కల్వచర్లలో అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో బడిబాట నిర్వహించారు. తల్లులకు గుడ్లు, బాలామృతం పంపిణీ చేశారు. గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శారద, అంగన్‌వాడీ టీచర్లు రజిత, అనసూయ, రమాదేవి తదితరులు ఉన్నారు.

మిషన్‌భగీరథ పనులపై ఇంటింటా సర్వే

పెద్దపల్లిరూరల్, జూన్ 10: నిట్టూరులో మిషన్‌భగీరథ పనులు, నల్లాల వివరాలపై సంబంధిత శాఖల అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేకంగా సర్వే చేశారు. మండల పంచాయతీ అధికారి సుదర్శన్ ఆధ్వర్యంలో అధికారులు సర్వే నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నల్లా కనెక్షన్ల వివరాలు అడుగుతూ కాప్పరింగ్ ద్వారా నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో రమేశ్ బాబు, పంచాయతీ కార్యదర్శి రమేశ్ పాల్గొన్నారు.

సుల్తానాబాద్ రూరల్,జూన్ 10: గ్రామాల్లో ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో దివ్యాదర్శన్‌రావు తెలిపారు. కాట్నపల్లిలో ఎంపీడీవో పర్యటించారు ఇంటింటికీ వెళ్లి తిరిగి నల్లా కనెక్షన్ వివరాలు తెలుసుకున్నారు. యజమాని ఫొటో తో పాటు నల్లా ఫొటోలను తీసుకున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పెద్దపల్లిరూరల్,జూన్ 10: మండలంలోని కాసులపల్లి ట్రినిటీ ఉన్నత పాఠశాల 2006-07 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యా సంస్థల వ్యవసాయకులు దాసరి మనోహర్‌రెడ్డి హాజరుకాగా ప్రోగ్రామ్ అధ్యక్షుడిగా బాపిరెడ్డి, ఉపాధ్యాయులు భూదేవి, రామస్వామి, నర్సయ్య, షబానా, నిర్మల, రాజు, లింగం, సతీశ్, సదానందం, శ్రీనివాస్ పాల్గొన్నారు. విద్యార్థులు అప్పటి జ్ఞాపకానలు నెమరువేసుకున్నారు. పాఠశాలలో చదివిన చిన్ననాటి ఆటలు, చేష్టలు గుర్తుకు చేసుకున్నారు.

గురువులతో పూర్వ విద్యార్థులు

గోవధ శాలలపై చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లి టౌన్, జూన్ 10: పట్టణంలో అనుమతి లేకుండా కోనసాగుతున్న గోవధ శాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తు హిందూవాహిని నాయకులు పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట సోమవారం బైఠాయించారు. ఈ సందర్భంగా హిందూవాహిని నాయకుడు ఉయ్యంకార్ సాయికుమార్ మాట్లాడారు. ఈనె 17న బక్రీద్ ఉన్నందున పెద్ద ఎత్తున గోవులను వధించేందుకు సన్నాహాలు చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు స్పందించి గోవులను తరలిస్తున్న వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇక్కడ నాయకులు హిందూవాహిని పట్టణ అధ్యక్షుడు పూసాల శ్యాం, ప్రధాన కార్యదర్శి వెంకట్‌సాయి, నాయకులు రాకేశ్, వెంకటేశ్, అరుణ్, రీక్షిత్, పవన్, శ్రీకాంత్, అజయ్, నరేశ్ పాల్గొన్నారు.

ముగిసిన చిరుతల రామాయణం

సుల్తానాబాద్ రూరల్,జూన్ 10: మండలంలోని భూపతిపూర్‌లో శ్రీ సీతారామాంజనేయ భజన మండలి ఆధ్వర్యంలో ఈనెల 8 నుంచి 10 వరకు చిరుతల రామాయణం నాటక ప్రదర్శన నిర్వహించారు. సోమవారం శ్రీ సీతారాముల కల్యాణ పట్టాభిషేక మహోత్సవం వైభవంగా జరిపించారు. మాస్టర్ పోచంపల్లి పోచమల్లు, కీబోర్డ్ శ్రీధర్, తబలా రమేశ్, మేకప్ శ్రీ సంతోషి వ్యవహరించారు. బీజేపీ నాయకుడు ఏగోలపు సదయ్యగౌడ్ పాత్రధారులను సన్మానించారు.

ఓదెల వ్యవసాయాధికారిగా రాంబాబు

ఓదెల, జూన్ 10: ఓదెల ఏవోగా బీ రాంబాబు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ కొంత కాలంగా ఏవో పోస్టు ఖాళీ ఉండడంతో కాల్వశ్రీరాంపూర్ ఏవో నాగార్జునకు అదనపు బాధ్యతలు ఇచ్చారు. అంతర్గాం నుంచి రాంబాబును ఓదెలకు డిప్యూటేషన్‌పై పంపించగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడారు. పంటల సాగులో ఆధునిక పద్ధతులు, మెలకువలు ఎప్పటి కప్పుడు తెలియజేస్తూ అధిక దిగుబడులు రాబట్టడానికి సహకరిస్తానని పేర్కొన్నారు. సాగు ఏమైనా సందేహాలు ఉంటే తమను సంప్రదించాలని కోరారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏఓకు ఏఈఓలు సంధ్య, స్వప్న, మౌనిక, సతీష్, కిరణ్ తదితరులు స్వాగతం చెప్పారు.

ఆలయానికి విరాళం అందజేత

ఆలయ నిర్మాణానికి విరాళం అందిస్తున్న రఘువీర్ సింగ్

జూలపల్లి, జూన్ 10 : జూలపల్లిలోని కొండపోచమ్మ ఆలయ పునర్నిర్మాణ పనులకు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ విరాళం అందజేశారు. రఘువీర్‌సింగ్ వ్యవసాయ క్షేత్రంలో తన తండ్రి విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు మహవీర్ సింగ్ 85వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మహవీర్‌సింగ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వ్యవసాయ క్షేత్రంలో 85 పండ్ల మొక్కలు నాటారు. మహవీర్‌సింగ్ జ్ఞాపకార్థం కొండపోచమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు రూ. 25 వేలు విరాళం అందజేశారు. కమిటీ సభ్యులు రఘువీర్‌సింగ్‌తోపాటు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ జూలపల్లి ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ లోక రవీందర్‌రెడ్డి, నాయకులు మెండె రాజయ్య, మెండె మల్లేశం, సిరికొండ కొమురయ్య, కామల్ల లచ్చయ్య, పొలవేని సతీశ్, అంకూస్, మంద అంజయ్య, అడిశెర్ల రాజేశం, కుటుంబ సభ్యులు సంపత్‌సింగ్, రణ్‌వీర్‌సింగ్ పాల్గొన్నారు.

నేత్రదాత సంస్మరణ సభ

జ్యోతినగర్, జూన్10: ఎన్టీపీసీ అన్నపూర్ణకాలనీకి చెందిన ఈదునూరి కిషోర్ ఇటీవల వడదెబ్బతో ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబం ఇంట్లో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు అవయవ, దేహదానంపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ అపోహాలు వీడి నేత్రదానానికి ముందుకు రావాలని కోరారు. కిశోర్ నేత్రదానానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, రామగుండం నగరపాలక డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, బాధిత కుటుంబాన్ని అభినందించారు. ఇక్కడ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కేఎస్ వాసు, పట్టణ ప్రచార కార్యదిర్శ బోళ్ల చంద్రశేఖర్, కార్పొరేటర్ రమణారెడ్డి, న్యాయవాది పూర్మ శ్రీనివాస్, నాయకులు ఈదునూరి పర్వతాలు, నేత్రదాత తల్లిదండ్రులు ఉమ్మయ్య శంకరయ్య, సోదరులు ఈదునూరి అశోక్, కిరణ్, సోదరి లలిత, శంకర్ ఉన్నారు.

రోడ్డు పనుల్లో వేగం పెంచాలి

ధర్నా చేస్తున్న నాయకులు

జూలపల్లి, జూన్ 10 : జూలపల్లి-పెద్దపల్లి మధ్య డబుల్ రోడ్డు పనులు వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం పాత బస్టాండ్ ప్రాంతంలో రాస్తారోకో చేపట్టారు. బీఆర్ఎస్ సర్కారు రోడ్డు విస్తరణ పనులకు రూ. 19.20 లక్షల నిధులు మంజూరు చేసింది. ఈ క్రమంలో దాదాపు ఆరు నెలల నుంచి గుత్తేదారు రోడ్డు నిర్మాణ పనులు నత్తనడకన చేపడుతున్నాడు. పనుల్లో వేగం పెంచి ప్రజల ఇబ్బందులు దూరం చేయాలని నిరసన వ్యక్తం చేశారు. రోడ్డు పనులు జాప్యం లేకుండా పూర్తి చేయకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పోలీసులు వెంటనే జోక్యం చేసుకుని అక్కడి నుంచి ఆందోళనకారులను చెదరగొట్టారు. ఇక్కడ నాయకులు గొట్టిముక్కుల సురేశ్‌రెడ్డి, కంకణాల జ్యోతిబసు, తీగల అశోక్ గౌడ్, ఒగ్గు మల్లేశం, పెద్దోళ్ల ఐలయ్య, దొడ్ల రాజయ్య, దాడి రవి, బొడిగె లక్ష్మణ్, నగునూరి లక్ష్మీనారాయణ, మేర్గు కన్కయ్య పాల్గొన్నారు.

సెయింట్‌క్లేయిర్ స్కూల్లో ఎంఈవో విచారణ

జ్యోతినగర్, జూన్ 10: ఎన్టీపీసీ పర్మినెంట్ టౌన్‌షిప్‌లోని సెయింట్ క్లేయిర్ పాఠశాల యాజమాన్యం రాష్ట్ర విద్యా శాఖ నిబంధనలను ఉల్లంఘించి ముందస్తుగా అడ్మిషన్ ప్రక్రియ చేపట్టి ప్రవేశ పరీక్ష పేరిట రుసుం వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదు అందగా, డీఈవో ఆదేశాల మేరకు సోమవారం రామగుండం ఎంఈవో రాజయ్య పాఠశాలను సందర్శించారు. నూతన విద్యా సంవత్సరానికి ఆరంభానికి ముందస్తుగా పాఠశాల యాజమాన్యం మూడు రోజులుగా అడ్మిషన్ ప్రక్రియను ప్రారంభించి సోమవారం చిన్నారులకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ నేపథ్యంలో ఎంఈవో వివరాలు సేకరించారు. కాగా ఈ ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లో సెయింట్‌క్లేర్ పాఠశాల యాజమాన్యం విద్యాశాఖ నిబంధనలను ఉల్లంఘించడం ప్రతి ఏడాది వారికి చెల్లుబాటు జరుగుతోందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

మట్టి టిప్పర్ల పట్టివేత

పెద్దపల్లిరూరల్, జూన్ 10: రాఘవాపూర్ ఇటుకబట్టీలకు మంథని మండలం బిట్టుపల్లి నుంచి మట్టి అక్రమంగా తరలిస్తున్న టిప్పర్లను సోమవారం భూగర్భ గనుల శాఖ, రెవెన్యూ, ఆర్డీఏ అధికారులు సంయుక్తంగా దాడులు చేసి పట్టు కున్నారు. మంథని నుంచి ఎలాంటి వేబిల్లులు లేకుండా వందలాది ట్రిప్పుల మట్టిని టిప్పర్‌ల ద్వారా తరలిస్తున్నారం టూ గ్రామస్తుల నుంచి అందిన ఫిర్యాదుల మేరకు అధికారులు మూకుమ్మడిగా దాడులు చేశారు. అనుమతి పత్రాలు ఉన్న వాహనాలను వదిలిపెట్టారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేని టిప్పర్లను అదుపులోకి తీసుకుని అనుమతి పత్రాలు చూసిన అనంతరం వదిలి పెట్టారు. దాడుల్లో భూగర్భ గనుల శాఖ అధికారి శ్రీనివాస్, రవాణా శాఖ సిబ్బంది, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నవీన్‌రావు పాల్గొన్నారు. ఏటా మట్టి రవాణా విషయంలో వేబిల్లులు మంజూరు చేసే భూగర్భగనుల శాఖ అధికారులు ఈ యేడాది కేవలం టిప్పర్ల నంబర్ల పరిమాణం మాత్రమే వేసి ఆర్డర్ పత్రాలు జారీ చేశారు. మట్టి ఎన్ని ట్రిప్పులు కొట్టినా ఎన్ని క్యూబిక్‌మీటర్‌లు తరలించినా లెక్కలేదనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

నులిపురుగుల నిర్మూలనకు కృషి

ధర్మారం,జూన్10: పిల